
Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం, 29 మే 2024, పేజీలు : 4



# విద్యార్థులకు ప్రలోభాల... వల

- తల్లిదండ్రులే లక్ష్యంగా సాగుతున్న వైనం..
- పదే పదే ఫోన్లు చేస్తూ అడ్మిషన్ తీసుకోవాలని ఒత్తిడి
- ప్రైవేట్ కళాశాలల పాట్లు
- హాల్ టికెట్ నెంబర్ ఎవరికీ ఇవ్వద్దని హెచ్చరిక
- సదుపాయాలు చూసి చేరాలని అంటున్న విద్యార్థి సంఘాలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28, సూర్య మేజర్ న్యూస్ :**
కామారెడ్డి జిల్లాలో ప్రైవేట్ కళాశాల యాజమాన్యం అడ్మిషన్ వల విసురుతున్నది. పిఆర్వో లని పెట్టి మరి తమ కళాశాలలో విద్యార్థులను చేర్చుకునేందుకు ఆఫర్ల మీద ఆఫర్లు విసురుతున్నారు. ప్రభుత్వ కళాశాలలో చేర్పిస్తే ట్యూషన్ ఫీజు ఉండదు గాని పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, కానీ మా కళాశాలలో చేరితే స్కాలర్షిప్ తో చదువుకునేందుకు అవకాశం ఉంటుందని, కళాశాలకి రాకున్నా అటెండన్స్ 50% వేస్తామని, పైగా అబ్బాయి కి అయితే ఆర్టీసీ బస్సు పాస్, అమ్మాయి కి అయితే పరీక్ష ఫీ కూడా కళాశాలనే భరిస్తుందని మాయ మాటలు చెప్తూ తల్లిదండ్రులను, విద్యార్థులను ఎర వేస్తున్నారు. దింతో తల్లిదండ్రులు ఆలోచన చేస్తూ, కొంత మంది అప్పుడే అడ్మిషన్ కొరకు హాల్ టికెట్ నెంబర్, ఫొటోలు ఇచ్చేస్తున్నారు. మరికొంత మంది అయితే తరువాత చూద్దాంలే అని దాట వేస్తున్నారు. ఇలా దాట వేస్తున్న వారికి మరి మరి ఫోన్లు చేస్తూ అడ్మిషన్ తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. (మిగతా 2వ పేజీలో)

## ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య



**సదాశివనగర్, మే 28, సూర్య మేజర్ న్యూస్ :**
సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన మగ్గం నరసయ్య (50) చెట్టుకురేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. గేదలు మేపే విషయంలో చిన్నపాటి గొడవతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఈ నెల 30 న లింగంపేట్ మండల సర్వసభ్య సమావేశం

**లింగంపేట్, 28 సూర్య మేజర్ న్యూస్ :**
ఈ నెల 30 గురువారం రోజున లింగంపేట్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి నరేష్ తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి భవనంలో మండల అధ్యక్షులు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల గౌరవ సభ్యులు వివిధ శాఖల అధికారులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలన్నారు.



## గిడ్డంగుల నిర్మాణానికి మోక్షం ఎప్పుడు...?

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 28 :**
ధాన్యం నిలువ చేయడానికి ఏటా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో వానకాలం, యాసంగి సీజన్లలో దిగుబడులు పెరుగుతున్నప్పటికీ ధాన్యం నిల్వ చేయడానికి సరిపడినని గిడ్డంగుల అందుబాటులో లేక ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో గతేడాది అప్పటి బారాస ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక గిడ్డంగి నిర్మించాలని నిర్ణయించింది. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో 56 మండలాలు ఉన్నాయి. ఇందులో 28 మండలాల్లో ఇదివరకే గోదాములు ఉండగా మిగిలిన 28 మండలాల్లో నిర్మించాలని భావించారు. ఏడాది గడిచిన పనుల్లో పురోగతి కనిపించలేదు. ఈ లోపు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కాంగ్రెస్ సర్కారు గిడ్డంగుల నిర్మాణానికి చొరవ చూపితే దాన్యం నిలువలకు మార్గం సుగమం అవుతుంది. ఉమ్మడి జిల్లాలో సాగు విధానం పూర్తిగా మారిపోయింది. పదేళ్ల క్రితం బెల్లం తయారీ అధికంగా ఉండేది. ముఖ్యంగా కామారెడ్డి ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచేది. ఆ తర్వాత బెల్లం తయారీ నిలిచిపోయింది. వరి సాగు ఏటా పెరుగుతూ వస్తుంది. రైతులు కూడా ఈ పంటకీ ప్రాధాన్యమిస్తున్నారు. వానాకాలం, యాసంగి రెండు సీజన్లలో జోరుగా వరి సాగు చేస్తున్నారు. క్వింటాల్ ధాన్యానికి పైగా మద్దతు ధర ఇవ్వడంతో అన్నదాతలు 2

# విద్యార్థులకు ప్రలోభాల వల

(మొదటి పేజీ తరువాయి)

## ఆఫర్లు ఫుల్. సౌకర్యాలు నిల్

జిల్లాలో ఇంతకు ముందు ఇంతకు ముందు జనరల్ కోర్స్ కళాశాలలు ఎక్కువగా ఉండేవి. ఒకేషనల్ కి సంబందించిన కళాశాలలు అరకొరగా ఉండేవి. కానీ ఇప్పుడు జిల్లాలో 50% పైగా కళాశాలలకు ఒకేషనల్ కోర్స్ అనుమతి ఇవ్వడంతో స్టాఫ్ కొరత ఏర్ప డుతుంది. ఇంతకుముందు ఉన్న ప్రైవేట్ ఒకేషనల్ కళాశాలలకు స్టాఫ్ కొరత ఉ ండటంతో ఒక్క గ్రూప్ కి ఒక్క స్టాఫ్ తోనే తరగతులు నిర్వహించడం జరిగిందని, అలా చేయడం వల్ల తమకు ఎం అర్థం కావట్లేదు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారు. ఒకపక్క ఇలా ఉంటే మరో పక్క ప్రైవేట్ కళాశాలలో దానర్జనే ధ్యేయంగా అరకొర స్టాఫ్ ని నియమించి తక్కువ స్టాఫ్ తో ఎక్కువ పనులు చేయిస్తూ లాభర్జన పొందుతున్నారని అర్థమ వుతుంది. ఇంటర్మీడియట్ బోర్డు కి మాత్రం తమ కళాశాలలో ఇంత మంది స్టాఫ్ ఉందని చూపిస్తూ లోపల మాత్రం ఒక్క గ్రూప్ కి ఒక్కరినే నియమించి లబ్ది పొందుతున్నారు. దింతో పాటు కళాశాలలో కనీసం తాగునీరు, ఫైర్ సేఫ్టీ, మూత్ర శాలలు, లాబోరేటరీ సదుపాయాలు కూడా సరిగా లేని కళాశాలలు మన కళ్ళ ముందే కన్పిస్తున్నాయి. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కళాశాలలో సౌకర్యాలు, స్టాఫ్ ఉందా? లేదోనని పర్యవేక్షణ చేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది.

## ఒక్కసారి ఆలోచించండి.

ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఉచితంగా చదువుతో పాటు, ఉచిత ఆర్టీసీ బస్సు, పరీక్ష ఫీజు కళాశాల వారే భరిస్తాము అంటే ఒక్కసారి ఆలోచించండి అంటూ విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులకి హెచ్చరిక చేస్తున్నారు. విద్యార్థులకు వచ్చే స్కాలర్షిప్ తీసుకొని చదువు చెప్తున్నారే తప్ప ఇంకా ఎం లేదని అంటున్నారు. అలాగే కళాశాలలో సరైన అధ్యాపకులు, సరైన సదుపాయలు లేకున్నా వారే ఇలా ఆఫర్ ఇస్తున్నారని, ఒకసారి కళాశాలలో సరైన సదుపాయలు, టీచింగ్ స్టాఫ్ ఉందా? లేదో? అని చూసి అడ్మిషన్ తీసుకోవాలని, అంతే కానీ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ఇచ్చే ఆఫర్లకు లొంగి విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్, ఫోటోలు ఇప్పుడే ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గిడ్డంగుల నిర్మాణానికి మోక్షం ఎప్పుడు...?




వరి సాగుకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఒక్కో సీజన్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 లక్షల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తుంది. పెరిగిన సాగు విస్తీర్ణం దిగుబడులకు అనుకూలంగా గిడ్డంగులు మాత్రం పెరగడం లేదు. ఉమ్మడి జిల్లాలో గిడ్డంగుల అవసరం ఎంతైనా ఉంది. కామారెడ్డి జిల్లాలో ఇప్పటికీ 25 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించినప్పటికీ సరిపోవడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. గిడ్డంగుల కొరత కారణంగా ధాన్యం సేకరణ నుంచి ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేవరకు పరోక్ష ప్రభావం పడుతుంది. కేంద్రం బియ్యం సేకరణ ఎల్బీవేసిన వ్యాగన్లు సమయానికి రాకపోయినా ఒకదానిపై మరొకటి ప్రభావం చూపుతుంది ఎఫ్సీఐ గోదాంలో బియ్యం పూర్తిగా నిండి ఉండడంతో మిల్లర్ల నుంచి సీఎంఆర్బీఎం తీసుకునే అవకాశం ఉ ండడం లేదు ప్రస్తుతం మిల్లులన్నీ బియ్యం తో నిండిపోతున్న దీంతో అప్పటికే రైతుల నుంచి మిల్లులకు వచ్చిన దాన్యం ఆరు బయట ఉండిపోతుంది. ఆరుబయట దాన్యం వర్షాలకు తడిచి మొలకలను కూడా వచ్చే సందర్భాలు ఉన్నాయి. కొందరు మిల్లర్లు ఇతర భవనాలు అద్దెకు తీసుకొని నిల్వచేస్తున్నారు. అదే సరిపడా గోదాంలో అందు బాటులో ఉంటే ఎఫ్సీఐ డిఎం తీసుకొని మిల్లుల నుంచి సేకరించే బియ్యాన్ని అందులో నిల్వ చేసుకునే అవకాశం లేకపోలేదు.



# ఘనంగా సింధూర పూజలు

రామారెడ్డి, మే 28, సూర్య మేజర్ న్యూస్ :

ఘనంగా సింధూర పూజలు నిర్వహించారని శ్రీ కాలభైరవ ఆలయం సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ, వైశాఖ మాస సందర్భంగా ప్రతి మంగళవారం ప్రత్యేక పూజలతో శ్రీ కాలభైరవ స్వామి ఆలయం వద్ద ఈ వారం రకరకాల కూరగాయలతో వివిధ ఆకృతలను అలంకరించి , కరెన్సీ నోట్ల దండ , అప్పడాలు దండలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించామని చెప్పారు . భక్తులు తెల్లవారుజా మునే పలు ప్రాంతాల నుండి వివిధ మార్గాల గుండా ఆలయానికి చేరుకొని మూలభావి వద్ద స్నానం ఆచరించి, తడి బట్టలతో కాలభైరవ స్వామి కీ జలాభిషేకం భక్తులు నిర్వహించారని చెప్పారు. పూజలో భాగంగా భజన సంకీర్తనలతో ఆలయం మార్మోగిందన్నారు. భక్తుల తాకిడికి ఆలయ ప్రాంగణం కిటకిటలాడిందని చెప్పారు. దాదాపు మధ్యాహ్నం 3:00 వరకు పూజలు నిర్వహించారు. భక్తులు వెంట తెచ్చుకున్న మొక్కులను , కట్న కానుకలు ధర్మ హుండీలో వేసి మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ భక్తులను వేదమంత్రోత్స వాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.





ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు ఎంపీపీ దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను ఉపయోగించుకోవాలి :

## రాష్ట్ర డైరెక్టర్ ఎంఎస సలీం




కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 28:

కామారెడ్డి పట్టణంలో పీవీఎన్ఆర్ డైరీ కళాశాలలో సమాచార హక్కు చట్టం 2005 పై ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర డైరెక్టర్ ఎంఎస్ సలీం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి డైరీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ కే సుమాపతి అధ్యక్షత వహించగా, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ మొహమ్మద్ సాహిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో బోధన్, ఎడపల్లి, నిజాంబాద్, ఆర్మూర్, నిజాంసాగర్, ఎల్లారెడ్డి, లింగంపేట్, సదాశివనగర్, గాంధారి తదితర మండలాల అధ్యక్ష కార్యదర్శులు మరియు యాక్టివిస్టులు డైరీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సమాచార హక్కు చట్టం 2005 గురించి సవివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ సలీం మాట్లాడుతూ., సమాచార హక్కు చట్టం దరఖాస్తు విధానం సెక్షన్ 6 వన్ మొదటి ఐపీసీ సెక్షన్ 191 మరియు 2 ఐపీసీ సెక్షన్ 193 అలాగే సమాచారాన్ని ఇవ్వని అధికారులపై రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అదే ప్రవీణ్ కుమార్ సమాచార హక్కు చట్టం గురించి క్లుప్తంగా సభ్యులకు వివరించడం జరిగిం దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### బడులపై చర్యలు కరువు. జిల్లాలో ఇష్ట రాజ్యంగా ప్రైవేటు బడుల ఏర్పాటు.

## చూసి చూడనట్లుగా అధికారులు.............?

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 28:**
జిల్లా కేంద్రంలో ఆరుబడులకు విద్యాశాఖ నుంచి అనుమతులు లేదు. ఇందులో ప్రవేశాలకు పొంది భవిష్యత్తును పాడు చేసుకోవద్దు. అధికారుల సూచనలు పొందాకే బడుల్లో జరిపించాలి. తాజాగా అధికారుల విడుదల చేసిన ప్రకటన కానీ అనుమతులు లేని విద్యాసంస్థలను కట్టడి చేయాల్సిన యంత్రాంగం అందుకు భిన్నంగా చోద్యం చూస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వచ్చే నెల 12వ తేదీ నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. తల్లిదండ్రులు పిల్లలను బడుల్లో జరిపించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. లేకపోతే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. జిల్లా కేంద్రంలో పదుల సంఖ్యలో ప్రవేట్ కార్పొరేట్ బడులు వెలుస్తున్నాయి. విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే కొన్ని పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నాయి. యాజమాన్యాల ప్రతినిధులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పిల్లలను వారి తల్లిదండ్రులను కలుస్తూ తమ బడులకు చేర్పించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు అనుమతులు లేని బడులను గుర్తించి చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో తనిఖీ చేసిన అనుమతులు లేని విద్యాలయయాలను నియంత్రించాల్సి ఉంది. కానీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చూసి చూడనట్లుగా వివరిస్తున్నటువంటి విద్యాశాఖ అధికారులు విద్యార్థి సంఘాల నాయకులు ఇతరులు ఫిర్యాదు చేస్తేనే తనిఖీలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో ప్రాథమిక తరగతులు నిర్వహణతో పాటు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులను నిర్వహణకు అనుమతి తప్పనిసరి అని 2015లో సర్కారు పేర్కొంది. ప్రైవేటు విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించి విద్యాశాఖ అధికారులు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతులు ఇవ్వాలి. కానీ బడుల యజమాన్యాలు విద్యాశాఖకు దరఖాస్తు చేసుకోవడం లేదు. మే నెలలో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి ప్రవేశాలు కల్పించి విద్యార్థుల తల్లిదండ్రులను మోసగిస్తున్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకపోవడం మౌలిక వసతుల కల్పనపై నిర్లక్ష్యం చేస్తూ నిబంధనలకు నీళ్ల వదులుతున్నారు. విద్యార్థులకు చదువును అర్హత పత్రాలను మరో పాఠశాల నుంచి తెప్పించి ఇస్తున్నారు.

**జిల్లా విద్యాశాఖ అధికారి రాజు**

బడులకు సంబంధించి సమగ్ర వివరాలు తెలుసుకున్నాక పిల్లలను అందులో చేర్పించాలని అనుమతి లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు అధికారులను సంప్రదించాకే ప్రైవేటు బడుల్లో ప్రవేశాలు తీసుకోవడం ఉత్తమమని ఆయన సూచించారు. జిల్లాలో ప్రవేటు బడులు 168 అనుమతి లేని సుమారు 40 అధికారులు గుర్తించినవి 10 వీటిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు అనుమతి పత్రాలు విద్యార్థులకు ఆట స్థలం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని అవకాశాలు ఉంటేనే అనుమతులు తప్పనిసరి అని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలియజేస్తున్నారు. అటువంటి స్కూల్స్ ను రద్దు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.




## వరి ధాన్యాన్ని పరిశీలించిన

### కేంద్ర ఆహార పౌరసరఫరాల శాఖ బృంద సభ్యులు

**బిక్కనూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని జంగంపల్లి, కాచాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ బృంద సభ్యులు మంగళవారం సందర్శించి అకాల వర్షాలతో వరి ధాన్యం నష్ట పోయిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షానికి నష్టపోయిన పంట గింజలను పరిశీలించారు. వర్షాల వల్ల కలిగిన అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరియు ధాన్యాన్ని పరిశీలించిన వారిలో కేంద్ర ఆహార పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు, పౌరసరఫరాల శాఖ ఇంచార్జ్ మేనేజర్ నిత్యానందం, సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ కిష్టయ్య, అధికారులు పాల్గొన్నారు.



## గంగమ్మ వంతెనకు ( ఎన్ని )

# గండాలు !!

**రామారెడ్డి, మే 28 , సూర్య మేజర్ న్యూస్ :**
గంగమ్మ వంతెనకు ఎన్ని గండాలు చుట్టుముంటాయని రామారెడ్డి ఎంపీపీ దశరథ్ రెడ్డి ఎద్దేవ చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం గర్గుల్ రామరెడ్డి ఇరు గ్రామాలకు చెందిన రెండు వంతెనలను పునర్నిర్మాణంలో భాగంగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ముందస్తుగానే గర్గుల్ బ్రిడ్జి పనులు పూర్తి అయిపోయాయని అన్నారు. మరి !! గంగమ్మ వాగు సమీపంలో వంతెనకు ఏమి గండాలు వచ్చాయో గాని పనులు నామమాత్రంగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు కాంట్రాక్టర్ ఎవరైనా సరే అతనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం వాగులో నీటి ప్రవాహంతో వచ్చి రాకపోకులకు ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు . ఈ వాగులో ప్రమాదవశాత్తు పడి గతంలో ఎందరో ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. బస్సు ప్రయాణికులకు , రైతులకు ఇబ్బందిగా మారి ఎటు వెళ్లకుండా దారులు లేకుండా అవుతాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టి వంతెనను, పనులను త్వరితగతి న పూర్తి చేస్తే ప్రజలకు అనుకూలంగా ఉంటుతుం దని అన్నారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులక అవగాహన కల్పిస్తున్న

### ఏ ఈ ఓ.లు, రాజా గౌడ్, ఎండి ముఖిద్



**ఎల్లారెడ్డి, 28 మే, సూర్య మేజర్ న్యూస్ :**
ఎల్లారెడ్డి మండలంలోని అన్న సాగర్ గ్రామ పంచాయతీ మరియు సోమార్పేట్ గ్రామ పంచాయతీ , పరిధిలోని రైతులకు , మంగళ వారం రోజు వ్యవసాయ విస్తరణ అధికారులు, రాజా గౌడ్, ఎం డి ముఖిద్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రాజా గౌడ్ , ఎండి ముఖిద్ లు మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్ ఉన్న డీలర్ ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు, ప్రైవేట్ కంపెనీ వాళ్ళు గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు అమ్మితే తీసుకోకూడదని , రైతులు విత్తనాలు కొన్నప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని , విత్తనాలు కొనే ముందు వ్యవసాయ అధికారి కానీ, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని సూచించారు ఈ రైతుల సదస్సులో, కురుమ పాపయ్య తో పాటు తదితర మహిళా రైతులు పాల్గొన్నారు ..!



# కబ్జా కు గురైన హాజీపూర్ సురాయి చెరువు

- అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం.
- రెవెన్యూ ఇరిగేషన్ల అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించాలి అంటున్న గ్రామస్తులు..!

**ఎల్లారెడ్డి, 28 మే, సూర్య మేజర్ న్యూస్ :** సాగునీటి ప్రధానమైనవి చెరువులు, కుంటలు చాలావరకు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నాయి. వందల ఏళ్ళుగా పంటల సాగు కు ఆధారంగా ఉన్న వీటికి రక్షణ లేకుండా పోతుందని పలువురు రైతులు చెబుతున్నారు. భూ అక్రమార్కులు చెరువు భూముల్లో సాగు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ గ్రామ శివారులో ఉన్న సూరాయి చెరువు కబ్జాదారుల కోరల్లోకి పోతుంటే పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఎక్కువ శాతం చెరువులు, కుంటల ఆధారంతో పంటలు పండుతుంటే ఇంతటి ప్రాధాన్యమున్న వాటిని రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో కుంటలకు ముప్పు వాటిల్లుతోంది. శిఖం భూములను ఆక్రమించుకొని పంటలు పంటలు పండిస్తున్నారు. దీంతో చెరువు చుట్టుపక్కల ఉన్న పొలాల రైతులు కొందరు అక్రమ దారులు సుమారు 20 ఎకరాల పైన చెరువు భూమి కబ్జాకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. చెరువుని ఆనుకొని ఉన్న పొలాల రైతులు చెరువు శిఖం భూమిని కబ్జా చేసి చదును చేసి శిఖం భూములలో పంటలను సాగు చేస్తున్నారు.దీనివల్ల చెరువు విస్తీర్ణం తగ్గిపోయి నీటి నిలువ సామర్థ్యం కూడా తగ్గుతుందని అంటున్నారు. చెరువు శిఖం కబ్జా అవుతున్న విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. సర్వే నంబర్ 65 లో ఉన్న సురాయి చెరువు సుమారు 83.05 ఎకరాల్లో చెరువు విస్తరించిది ఇందులో ఇప్పటికే 20 ఎకరాల పైన కబ్జాకు గురైందని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం లేదని రైతులు వాపోతున్నారు. చెరువుల రక్షణ బాధ్యత రెవెన్యూ, నీటిపారుదుల శాఖలదే అయినా నీటిపారుదల శాఖ అధికారులు ముందుకు అడిగేసి కబ్జాదారులను కట్టడి చేస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం ముందుకు రావడం లేదు..!
ఇప్పటికైనా రెవెన్యూ శాఖల అధికారులు స్పందించి సర్వేలు చేపట్టి కబ్జాలను అరికట్టేందుకు పక్కడబంది చర్యలకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**

మండలంలోని హాజీపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని హాజీపూర్, కట్టకింద తండా, జేత్య తండా, హాజీపూర్ తండాలకు కలిసి ఒకటే చెరువు ఉంది. సర్వే నంబర్ 65లోని ఈ చెరువు కింద సుమారు 83.05 ఎకరాలు విస్తరించి ఉన్నాయి. చెరువు శిఖం భూములు అక్రమంగా కబ్జాలు చేస్తున్న విషయమై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు సేకరించిన క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడం లేదని తాండవాసులు ఆందోళన చెందుతున్నారు. పరిశీలన చేపట్టి చెరువు శిఖం అన్యాక్రాంతం కాకుండా చూస్తామని హామీ ఇస్తున్నప్పటికీ ఇప్పటివరకు సంబంధిత రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం**

హాజీపూర్ చెరువు కబ్జాకు గురవుతుందని గత ప్రభుత్వంలో చాలాసార్లు అధికారులకు ఫిర్యాదు చేశామని, ఫిబ్రవరిలో కూడా మరోసారి అధికారులకు ఫిర్యాదు చేశామని అధికారులు మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో గ్రామస్తులకు ప్రశ్నగానే మిగులుతుంది. రెవెన్యూ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేపట్టి అందులో శిఖం భూమి ఎంత ఉందో నిర్ధారించాలని అంటున్నారు. అధికారుల సమన్వయ లోపాన్ని అలుసుగా తీసుకొని కబ్జాదారులు చెరువులను కబ్జా చేస్తూ పంటలను చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంతో శిఖం భూముల సర్వే నిలిచిపోయింది.**
**ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు వివరణ**

చెరువు శిఖం కబ్జా అవుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. చెరువు శిఖాన్ని కాపాడేందుకు భూమిని సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించాం..



సర్వే పూర్తయ్యాక హద్దులు ఏర్పాటు చేస్తాం. చెరువు శిఖం కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకుంటాం..!

**ముందుగా సర్వే చేయించాలి.**

హాజీపూర్ గ్రామ శివారు లో ఉన్న సురాయి చెరువును సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల వారు ఉమ్మడి సర్వే చేయించి హద్దులు చూపాలని గ్రామానికి చెందిన గిరిజన రైతు సబావత్ కిషన్ అధికారులను కోరుతున్నారు. గతంలో 2021 నుంచి చెరువు శిఖం భూమి కొందరు అక్రమార్కులు సాగు చేసి ,బోర్లు వేసి పంటలు పండిస్తున్నారని, ఈ విషయం అధికారులకు విన్నవించినప్పటికి ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోలేదు. ఇరిగేషన్ డీ ఈ కి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. ఈ విషయమై డీ ఈ రెవెన్యూ వారికి జయింట్ సర్వే కోసం తెలిపినప్పటికి ఎలాంటి పురోగతి లేదని, వెంటనే జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకుని సురాయి చెరువు శిఖం భూమి కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

## రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**భిక్కనూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వం నుండి సింగిల్ విండో సొసైటీ ద్వారా రైతులకు అందించే రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని, మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ రైతులకు సూచించారు. మంగళవారం స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో జలుగ, జానుము విత్తనాల అమ్మకాన్ని సొసైటీ సీఈవో మోహన్ గౌడ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిలుగా, జానుము విత్తనాలు అవసరం ఉన్నవారు తమ పట్టా పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## జొన్న కొనుగోలు కేంద్రాల గడువు పొడిగించాలి.

**కలెక్టర్ ఏవో కు పర్మల్ల రైతులు వినతి**

**లింగంపేట్, మే 28, సూర్య,మేజర్ న్యూస్:** జొన్న కొనుగోలు కేంద్రాలను పొడిగించాలని పర్మల్ల రైతులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ ఏవో మసూద్ హమ్మద్ కు వినతి పత్రం అందేశారు. మండలం లోని పర్మల్ల గ్రామం లో 400 ఎకరాల్లో జొన్న పంట వేశామని రైతులు మొర పెట్టుకున్నారు.



ఆరుగాలం పండించిన పంటను అమ్ముకోవడానికి తిప్పలు పడుతున్నామని లింగంపేట్ మండలంలోని పర్మల్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈనెల 31 కి జొన్నల కొనుగోలు నిలివివేస్తామని అధికారులు చెప్పున్నారని వారు పేర్కొన్నారు.జొన్న కొనుగోలు కేంద్రాల గడువు పెంచి తమకు న్యాయం చేయాలని కోరారు.

## జీలుగు, జనుము విత్తనాల పంపిణీ

**సదాశివనగర్ మే 28 సూర్యా మేజర్ న్యూస్** మండలంలోని అన్ని సొసైటీ కేంద్రాలలో బుధవారం ఉదయం%శీ% నుండి జీలుగ మరియు జనుము విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు. సదాశివనగర్ మండలానికి జనుము 120 క్వింటాళ్లు, జీలుగు 296 క్వింటాళ్లు వచ్చాయని తెలిపారు. రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరు.